ఆంధ్రభూమి వివిధ విజ్ఞాన సంపుటి

17-2 1963 ఆదివారం

జాతి దురహంకారమే చైనా ఉమ్మసుకు కారణం

(కమ్యూనిస్టు చైనా హిమాలయ దండయాత్రకు పర్యవసానాలు, తటస్థ విధానం, పంచశీల, కమ్యూనిస్టు సిద్ధాంతాలతో ఎట్టి సంబంధం లేదని కెనడాలో మాజీ భారత హైకమీషనరు శ్రీ వెంకటాచార్ ఈ వ్యాసంలో సోదాహరణంగా నిరూపించారు. చైనా సామ్రాజ్య విస్తరణ కాంక్షకూ, బలాబలాల పరీక్షకు అది నిదర్శనమని ఆయన నిర్ధారణ చేశారు.)

తమ వర్తమాన చర్యలను గతం నుంచి మధ్య పరచడం విప్లవ వ్యవస్థల సమసరించే ఎత్తుగడర్ లో ఒకటి. విప్లవాత్మక వ్యవస్థ రాజకీయ ఆశయాలు, లక్ష్యాల విషయంలో బయట ప్రపంచం కన్నా గప్పడమే ఇందులోని అంతర్యం. చైనా కమ్యూనిస్టులు యీ పద్ధతికి మెరుగులు దిద్దుతున్నారు. "సోవియట్ యూనియన్"లో జరిగినది సృష్టి నిర్మాణం కాగా చైనాలో మనఃసృష్టి నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న "వ్యాఖ్యానం సముచితంగా ఉంటుంది.

పూర్వ ఔన్నత్యం

ఒక్కొక్క సందర్భంలో ఒక దేశం యొక్క గత వైభవ ప్రాముఖ్యం గురించి కొంచెం ఎక్కువగా చెప్పుకోవడం మనకు అనుభవమే. చైనా విషయంలో ఆ దేశ విప్లవ విధానం తీరు చైనా పూర్వ వైభవ పున రుద్ధరణకు సూచనగా కనిపిస్తున్నది. ఆ విధంగా చూస్తే విప్లవ విధానం అభివృద్ధి నిరోధక పద్ధతి లో కొనసాగుతోందని చెప్పాలి. ఈ విషయం విస్మరించబడి చైనా విప్లవం ఆసియా పునర్జీవనంగా భావించడం జరిగింది, చైనా సాగరితీర సంస్కృతుల ప్రాశస్త్యాన్ని కమ్యూనిస్టులు తేర మరుగుకు తోశారు గతకాలం నాటి సాలె గూళ్ల కొసం మనం అన్వేషిస్తుంటే, కమ్యూనిస్టులు తమ విప్లవ లక్ష్యాల కుతంత్రాలను వమ్ముతున్నారు.

కమ్యూనిస్టు చైనాను గురించిన జాస్తవిక పరిస్థితులను తెలుసుకోవాలంటే ఇట్టి "సాలెగూడులను" నిర్మూలించాలి. చైనా సల్లక్షణాలను గురించి ప్రచారంలోకి వచ్చిన గాథలన్నీ పోతపోసి పాడ-కులైన కొందరు పశ్చిమ దేశాల పరిశీలకులు, ముఖ్యంగా జెసూట్లు సృష్టించినట్టివే. చైనీయులు శాంతి వాదులనీ దురాక్రమణ అనేది వారికి తెలియ తెలేలియదనీ సామ్రాజ్యవిస్తరణ కాంక్ష మొదలే లేదనీ వారికి గ్రంథ పఠనే లోకమనీ జెసూట్లు ప్రచారం చేస్తూ వచ్చారు.

చైనా భాషావేత్తలు చైనా గత వైభవాన్ని లోకానికి చాటడానికి చాల కృషి చేశారు పశ్చిమ రాజ్యాల ఊహావక్తిపై చైనా ఒక స్థిరమైన అభిప్రాయం ఏర్పరచడానికి వారి అభిప్రాయంతో పరిభావించడం వాస్తవానికి దూరమే కాగలదు. "ఓపియం (నల్లమందు) యుద్ధం" తర్వాత ఒక శతాబ్దం పాటు చైనీయులు దుర్భర పరిస్థితి అనుభవించిన కాలంలో వారిని మెచ్చుకుంటూ వర్ణించిన గాథలు కూడ వాస్తవికతకు ఎంతో దూరంగా ఉన్నాయి.

పశ్చిమ రాజ్యాల విధానం

కిందటి దశాబ్దంలో పశ్చిమ రాజ్యాలు చైనా విషయం పట్టించుకోక పోవడం ఆశ్చర్యంగా కనిపిస్తుంది భారత సామ్రాజ్య రక్షణకే బ్రిటిష్ వారు శ్రద్ధ వహించారు భారతదేశ సరిహద్దుల రక్షణ అవసరంరీత్యానే చైనా ప్రస్తావన వస్తూండేది అతే అవాడు భారతదేశ సరిహద్దులను ఇతర ఐరోపా రాజ్యాల పోటీనుంచి రక్షించుకోవలసి వచ్చింది గాని చైనానుంచి కాదు ఇండో చైనాలోని ఫ్రెంచి వారి మధ్య ఆసియాలో "బారు" రాజులకిండ ఉన్న రష్యా. సింకియాంగ్, టిబెట్టులనుంచి భారతదేశ రక్షణ అవసరమయినది.

పంధొమ్మిదవ శతాబ్దంలో యూరపియన్ రాజ్యాల దోపిడీ చర్యలు చైనా దక్షిణ కోస్తా ప్రాంతంలోనే జరిగాయి చైనా సరిహద్దు ప్రాంతాలలోనే అవి కేంద్రీకరించ బడ్డాయి చైనా సామ్రాజ్యం ఆసియా నడిబొడున ఉన్నదన్న విషయం ఆనాడు వారు గుర్తించలేదు బ్రిటిష్ వారిన్నున్న చైనాలో యాంగ్ గిటిజ్ లోయ మీదనే పడింది.

వాస్తవ విషయాలు

పాఠశాలలు కాలాలతో పాటు చైనాను అర్థం చేసుకోరడానికి ప్రయత్నించడం పర్యవసాదకరం కమ్యూనిస్టు విప్లవానంతరం చైనా కీలక విధానాలను పైదృక్పథతో అంచనా వేయడం పప్పులో కాలు వేయడమే కాగలదు. ఇప్పుడు చేయవలసినది చైనీయుల దృక్పథాన్ని చైనీయులను గురించిన వాస్తవ విషయాలని.

భౌగోళికంగా చూస్తే, హిందూకుష్ పర్వతాలమంచి కొరియా వరకూ విస్తరించి ఉన్న సువిశాలప్రాంతం యొక్క నడిబొడ్డు చైనా అది సువిశాలమైన దేశం జనాభా అత్యధికంగా గల దేశం. నడిబొడ్డుగా ఉన్న ఆ ప్రాంతం వారికి అధికారం, శక్తి చేకూరినప్పుడల్లా పూర్వ పూర్వవైభవ పునరుద్ధరణకుప్రయత్నం జరుగుతూ ఉంటుంది చైనాకు అది పరిపాటి అయిందన్న విషయం ఆదేశ చరిత్ర ఎరిగిన వారు అందరూ ఎరుగున్న సత్యమే. "చైనా పుత్రులు" అన్న గ్రంథ రచయిత తమ గ్రంథంలో "పేలాది సంవత్సరాలు రాజుల పాలన క్రింద ఉన్న చైనా కంటె కమ్యూనిస్టు చైనా అత్యాధునికమూ కడు సమర్థవంతమూ, నిర్దాక్షిణ్యతతో కూడిన పాలక వ్యవస్థ గలదేశం అని పేర్కొన్నారు. ఇంకో తేడాను కూడ దీనికి కలపవలసి ఉన్నది అదేమంటే కమ్యూనిస్టులు గద్దె ఎక్కిన తరువాత పాలక విధానాన్ని పూర్తిగా మార్చు చేశారు. పాతసాంప్రదాయాలను తారుమారు చేశారు అయినప్పటికి 1960 నాటికి కూడ వారి కొత్త విధానాలు ప్రజలను సరిగ్గా ఆకర్షించలేక పోయాయి.

చైనాకు ఆధిమంచి శత్రువులు ఉత్తర సరిహద్దునే ఉన్నారు. ఉత్తర, యూరాన్య సరిహద్దుల విషయంలో చైనాకు దీర్ఘకాలంగా తీవ్రమైన ఒతిడి కలిగింది. కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం సోవియట్ యూనియన్ తో ఒక ఒప్పందం చేసుకుని రక్షణ కవచాన్ని పొందడంవల్ల వారి ఉత్తర సరిహద్దున శత్రు ప్రమాదం తప్పిపోయింది అందువల్ల చైనా ఆసియాలు బలియమైన దేశంగా తయారవడానికి మంచి అవకాశం కల్గింది

దృష్టి మరల్పు

అటు తరువాత చైనా తన దృష్టిని దక్షిణ దిశవైపుకు మళ్ళించడానికి అవకాశం లభించింది. భారత దేశం ఆగ్నేయ ఆసియా దేశాలపై చైనా కళ్ళు పడ్డాయి ఆసియాలో జాను లోగడ కోల్పోయిన బలాన్ని తిరిగి పుంజుకుని ఆసియా నాయకత్వం వహించాలన్న దురాశ చైనాకు పెచ్చు పెరిగింది.

ఈ విషయంలో చైనాను నేతిబీర కాయతో పోల్చవచ్చు. ఎండుకంటే నేతిబీర కాయలో నెయ్యితేనెలే చైనాకు ఆసియాలో నాయకత్వం మృగ్యం, నీటిలో తేలియాడే మంచు తెప్పలాగ చైనా దురాశను అందరూ పసిగట్టనే గట్టారు చైనా ప్రారంభించిన దురాక్రమణలు కీలకపు పెత్తులూ సామ్రాజ్య విస్తరణ కాంక్షతో కూడి నట్లివే చైనా నడిబొడ్డు ప్రాంతం అధికార మూల కేంద్రం ముందుగా నిర్ణయించిన అధికార విస్తరణ విధానానికి భంగం లేకుండా కమ్యూనిస్టు చైనా విప్లవ చర్యలను అమలు జరుపుతోంది

ఆసియాలోని పూర్వపు వలస దేశాలకు నిజమయిన స్వేచ్ఛ రాలేదన్న రష్యా అధినేత స్టాలిన్ వాదాన్ని చైనా కమ్యూనిస్టులు బలపరిచారు. ఆ తర్వాత బాండుంగ్ సమావేశంలో పాల్గొనడం పంచశీల ఒప్పందం జరిగాయి కాని ఇప్పుడు సిద్ధాంత సంబంధమయిన విభేదాలు. దురాక్రమణ చర్యలు ఎవరిని లక్ష్యపెట్టక పోవడంలో నిమగ్నమై ఉన్నది చైనా ప్రభుత్వం.

కమ్యూనిస్టు చైనా భారతదేశంపై జరిపిన దురాక్రమణ సందర్భంలో ప్రశాంత సహజీవనంవల్ల తమకు లభించే ప్రయోజనం లేదనీ, ఆసియాలోని తటస్థ దేశాల సద్భావం తమకు పొరిగించే దేమీ లేదని చైనా పాలకులు అభిప్రాయపడుతున్నట్లు స్పష్టపరుస్తున్నది

ప్రతిదేశం ఏదో ఒక రాజ్య కూటమిలో చేరక తప్పదన్న తమ పూర్వ విశ్వాసాన్నీ, సిద్ధాంతాన్నీ చైనా తిరిగి అనుసరిస్తున్నట్టు స్పష్టమవుతోంది. తటస్థ విధానం ఒక ముసుగు వంటిదని, మధ్యేమార్గం అసలే లేదనీ 1949 లో మావో ప్రకటించాడు

దృఢ సంకల్పం

అదే భావమయితే, చైనా తన కబంధ హస్తాలను దక్షిణ సరిహద్దుల మీదికి చాచడానికి ఆసరిహద్దుప్రాంతాలను కబళించడానికి దృఢ సంకల్పంతో ఉన్న దన్నమాట. తన ఉత్తర సరిహద్దున గల శత్రువులకు బదులు దక్షిణం వైపు శత్రువులను కొని తెచ్చుకోడానికి చైనా ప్రయత్నిస్తోందన్న మాట. "మన దేశం తిరిగి ఎన్నడూ పరాక్రాజాలదు. మనం నిలబడ్డాం" అని మావో 1949 లో మరో ప్రకటన చేశారు. ఈ "నిలబడడం" ఎవరి పైన, ఎందుకు అని మనం ప్రశ్నించుకోవాలి.

"చైనాకు తిరుగుయాత్ర" అన్న గ్రంథాన్ని రచించిన పాశ్చాత్య గ్రంథకర్త జేమ్సుబెర్ బ్రూమ్‌చౌ-ఎన్-లైను దర్శించినప్పుడు "చైనా మనగలదు. చైనా పేచిఉండగలదు" అన్నారట. నిజానికి చైనా పేచి ఉన్నదా? చైనా హిమాలయాలపై ప్రారంభించిన దండయాత్ర గార చేరుగా ఉన్నది.

సామ్రాజ్య విస్తరణ కాంక్షతో బలాబలాల పరీక్షే ఆ గాథ. తూర్పు ఆసియాలో చైనా కుతంత్రం భౌగోళిక రాజకీయాలతో కూడి ఉన్నది ప్రజాస్వామ్యం, కమ్యూనిజం, తటస్థ విధానం, సహజీవన సిద్ధాంతాలతో దానికి ఎట్టి సంబంధం లేదు. చైనా చక్రవర్తులు అప్పటి ప్రజలను గారడీ చేసినట్లు కమ్యూనిస్టు పాలకులు యీ నాడు విప్లవం పేరుతో వారిని గారడీ చేస్తున్నారు. అంతే తేడా.

ఎరువుల బరువు పనిని పోలాలలో ఎంటలు బాగా పండుతాయన్న విషయం అనుభవపూర్వకంగా గ్రహించుకొన్న అలిగఢ్ జిల్లా కురాసా గ్రామకర్షకుడు

అంగరక్ష:

మన జిహ్వను కాపాడుకోటం ఎలా?

ఏ ఇంద్రియాన్నయినా అరికట్టవచ్చునుగాని జిహ్వను అరికట్టటం కష్టం మిగతా ఇంద్రియాలను నిగ్రహించటం ఒకఎతు: నాలుకను నిగ్రహించటం మరొక ఎత్తు.పుట్టెకొకబుద్ధి. జిహ్వకొక రుచి. రకరకాల రుచులుకల పదార్థాలనూ, షడ్రసోపేతమైన భోజనాలనూ జిహ్వ కోరుతూనే ఉంటుంది.

రుచిని సూచించే అంగం నాలుక. నాలుక మీదా అంగిలి మీదా ఉండే అనుత్వచ (మ్యూకస్ మెంబ్రేన్)లో రుచిని సూచించే నరాలు ఉన్నాయి. సరాల కొనలలో "ప్లాస్కు" ఆకారంలో ఉండే అంగాలే రుచిని సూచిస్తాయి. ఇవి సరిగా ఆరోగ్యంగా ఉంటేనే మనం మామిడి పండ్ల మాధుర్యాలనూ, ఆవకాయ ఆనందాలనూ అనుభవించగలిగేది.

నాలుకవల్ల పర్యాప్తి, పొత్తిడి, వేడి, చలవా, మంటా, రుచీ వగైరా జ్ఞానాలు కలుగుతాయి. మాట్లాడటం లోకూడా నాలుక ముఖ్యపాత్ర వహిస్తుంది. అందుకనే నాలుకారాతే కాలే విరుగుతుంది. కానీ నోరు జారితే జీవితాలే శిథిలమవుతాయి. ఆవరాలే కూలిపోతాయి అంటారు అనుభవజ్ఞులు. నాలుకవల్ల తెలిసే రుచులు తీపి, చేదు, ఉప్పు, వగరు, కారం, పులుపు వగైరాలు ఈ రుచులు గల పదార్థాలు నోకి నప్పుడు నాలుకలో ఉండే రుచి కణాలలో కొన్ని రసాయనిక చర్యలు జరుగుతాయి. ఈ చర్యల ఫలితాలు జిహ్వ నరాల ద్వారా మెదడులోని రుచి కేంద్రం చేరి, రుచి అనే జ్ఞానం అనుభవాన్ని కలిగిస్తాయి.

నాలుక ఆరోగ్యానికి కొంత శ్రద్ధ నాలుకను చూసి మనిషి ఆరోగ్యాన్ని

డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

నిర్ణయించవచ్చు. మనం ఆరోగ్యంగా ఉండి, జీవితాన్ని అనుభవించాలంటే మన జిహ్వేంద్రియాన్ని రక్షించుకోవాలి.

1. నాలుకను గురించిన ప్రథమ చూచన పరిశుభ్రత. అనుదినమూ పాచి పోయేలా నాలుక గీచుకుని శుభ్రపరచుకోవాలి. దంతాల్లూ, నాలుకా, నోరూ శుభ్రంగా ఉంటేనే గాని ఆరోగ్యం పరిగా ఉండదు. కాబట్టి దంత ధావన క్రియలో నాలుక గీచుకోటం ఒక ముఖ్యమైన కాండ.

2. నిద్ర లేవగానే దంత ధావనానికి ఉపక్రమించటం ఉత్తమం. నాలుక మీది పాచి ఉమ్మితో కలిసి లోపలికి వెళ్లితే అహారోగ్యానికి దారి తీయవచ్చు. అందుకనే "బెడ్ కాఫీ" అలవాటు మంచిది కాదని గ్రహించి విడిచిపెట్టాలి.

3 నాలుక శరీరం ఆరోగ్యాన్ని సూచించే మీటరు అందుకనే వైద్యులు రోగి నాలుకను పరిశీలిస్తారు. నాలుక తెల్లగా పాలిపోయినట్టు ఉంటే శరీరంలో రక్తం తక్కువగా ఉన్నదని సూచిస్తుంది. మన పిల్లలకూ, బంధువులకూ మితుర్లకూ ఇలా ఉంటే వైద్య సలహా పొంది, అవసర మైతే రక్త పరీక్ష చేయించుకుని చికిత్స పొందాలి.

4. నాలుక సామాన్యంగా గరుకుగా లేక ఎదుపురంగులో ఉంటుంది. అలాకాక, నున్నగా ఎట్టగా ఉంటే బి. కాంప్లెక్సు విట మినులో పాన్నిసూచిస్తుంది. కొన్ని విటమినుల సముదాయం "బి" కాంప్లెక్సు వీటిలో రిబోఫ్లేవిన్, నికోటినిక్ ఆసిడ్. బి 12 ఫోలిక్ ఆసిడ్ విటమినుల లోపాలు నాలుక మీద వ్యక్తంగా కనబడతాయి. ఆహారం ద్వారా, ఔషధాల ద్వారా ఈ విటమినలు పూరించటం అవసరం.

5 నాలుక మీద విపరీతంగా పాచి పట్టి, కరడుగట్టి నట్లు ఉండటం వ్యాధి లక్షణం అని గుర్తించాలి. అరోచకం. అగ్ని మాంద్యం, మలబద్ధకం వగైరాలలో ఈ స్థితి ఏర్పడుతుంది.

6. జ్వరంలో బాధపడే వ్యక్తి నాలుకను పరిశీలించి డాక్టర్లు రోగనిర్ణయం చెయ్యటంకర్దు. ఉదాహరణకు వారం రోజులకు పైగా జ్వరం కాస్తున్న రోగి నాలుక మధ్య భాగంలో పాచి ఉంటే సన్నిపాతం (టైఫాయిడ్) అని డాక్టర్లు గుర్తిస్తారు.

7. నాలుకా నోరూ వూసినప్పుడు ఏవిటిన్నా గోరు భగ్గున మండిపోతుంది

(మిగతా 4వ పేజీలో)

స్కెచ్

"వేలంవెర్రి" మనస్తత్వాలు

అమర్ జీ

ఏపనినయినా విజయవంతంగా పూర్తి చేసుకోవలెనంటే అభిలాష, పట్టుదల అనేవి మానవునికి అత్యవసరంగా ఉండాల్సిందే.

ఈ అభిలాష పట్టుదల కొంచెం తీవ్రంగా పరిణమించినప్పుడు "వెర్రి" లోకిదిగుతుందంటారు కొందరు అయితే యిక్కడ వెర్రి అనేపదం సంకుచితార్థంలో ఉపయోగించబడడం లేదన్న మాట. తొండముదిరి ఊసరవెల్లి అయినట్టుగామా, గొంగళిపురుగు ముదిరి సీతాకోకచిలుక అయినట్టుగా నూ యిక్కడ మానవుని కార్యదీక్షగూడా ముదిరి "వెర్రి"గా మారిందన్నమాట

ఈ వెర్రి అనే పదానికి ముందు వేలం అనే పదాన్నిగూడా చేర్చితే అర్థం మరీ సుస్పష్టమవడానికి వీలుగా ఉంటుంది 1. "అతడు పరీక్షలకోసమై వేలంవెర్రిగా చదువుతున్నాడు:" — 2. "రాజకీయనాయకులు మా వూరు వచ్చినప్పుడు జనం వేలంవెర్రిగా నారి చుట్టూమూగారు:" — 3 "వాడు వేలంవెర్రిగా సినిమాలు చూస్తాడు" 4 "అపాడభూమికి గారెలంటె మహా వేలం వెర్రి."—ఇత్యాది వాక్యాల్లోని "వేలంవెర్రి" పదం ఆయా క్రియల్లో అయావ్యక్తుల అభిలాషలను, పట్టుదలను ప్రస్ఫుటం చేసిస్తోంది.

తరచూ చూస్తూనే ఉంటాం—ఏ వస్తువులనైనా (జీవులను గూడా!) "పాటకు పెట్టినపుడు పాటపెట్టినవ్యక్తి ప్రజల్లో ఎక్కువపోటీ ఉండేలా చూసుకొంటాడు: పోటీ తీవ్రంగా ఉన్నపుడు ప్రజల హావభావచేష్టలు తిలకించి నట్లయితే వేలంలోని మజాలేక-వేలంవెర్రి యిట్టే అర్థంచేసుకోగలం.

సాధారణంగా రైలుపెట్టెల్లోనూ బజారులలోనూ జరిగే హాటల్లో మఖాటా పరుగే (ఎక్కువ) పాటపాడే వాళ్ళకు అంటగట్టబడి పాడించేసేల్స్ లు (సరుకును పాటద్వారా అమ్మించేవాళ్ళు) అధికలాభాలు గుంజుకోవటంవల్ల పాటపాడే వాళ్ళందరినీ వెర్రివాళ్ళనుగా జమసేసుకుంటారు మన పెద్దలు.

అయితేఖచ్చితంగా, నియమబద్ధంగా న్యాయంగా వేలంపాట జరిపించే వ్యక్తులు కంటెనీలు లేకపోలేదు. కాని ఇలాంటివి బహు అరుదు.

ఏమైతేనేమి, వేలంవెర్రి అనేపదం మంచికీ చెడుకూ సందర్భాను సారంగా ఉపయోగింప బడుతూనే ఉంది.

మనం వర్తికల్లో యిటీవలచూస్తూనే ఉన్నాంగదా—చైనాదురాక్రమణఫలితంగా జాతీయరక్షణనిధికోసం "వేలం వెర్రి" ఎలా పరాకాష్ఠనందుకొందో "నిధి" కోసం—ప్రచారంచేసే మాత్రలకు తడికరవాయకులకు లభించినవస్తువులను తిరిగి వేలంవేసి డబ్బు రాబట్టుకోవడం చాలా చోట్లాజరిగింది: ఎవరో బీదవాడు నిధికి ఒక కోడిగుడ్డు యివ్వగా వేలంపాటలో రెండొందలకు పైచిలుకుగానే అది పాడబడినటు, మంత్రిణిగారికి ఒక పేదవాడు ఒక రూపాయి—నోటివ్వగా. అదేనోటు ఆ మంత్రిణిగారే పాటపెట్టగా అరవైఐదు రూపాయలు వచ్చినట్లుగాను: ఒక పేద ఉపాధ్యాయుడు తన ప్యాకెట్ నిధుంటువును తన శిష్యులముందే నిదిలోపమై "పాట"కు పెట్టగా 12 రెట్లుకఅమ్ముడుపోయిందని — — ఇత్యాది వార్తలు (నిజసంఘటనలు కోకొల్లలు) ఇలాంటి వేలంపాటలవెర్రి యీ అవాంతర సమయంలో మరీ ఉధృతమైపోయింది ఇది చాల హర్షదాయకమే. ఈ రకపు వేలంవెర్రిద్వారా ప్రజా చైతన్యం, ప్రజలదేశభక్తి బహిర్గతమవుతుందిగదా! వేరే సంకుచిత దృష్టితోయీ "వెర్రి"ని చూడగలరా ఎవరైనా?

నిజంమాట్లాడితే యిటువంటి వెర్రి ఇంకా అత్యధికంగానూ, పరిమితిలేకుండానూ అభివృద్ధి చెందవలసి దేనంటాను కాని స్వార్థమైన ఆశలతో మాత్రం ఎవరూ నిధికి వస్తువుల నివ్వరాదు.

ఒక హైస్కూల్లోని వార్షికోత్సవ సందర్భంలో ఆటల్లో గెలుపొందిన కొందరు విద్యార్థులకు కొన్ని బహుమతు లివ్వబడ్డాయి ఆ విద్యార్థుల్లో కొందరికి తమ కన్నబడిన బహుమతులు చాలా చిన్నవిగానూ విలువలేనివిగానూ తోచినై. ఇంకేం, వెంటనే బహుమతులిచ్చే నాయకునివద్దకు వెళ్ళి వాపస్ చేసి. వాటిని వేలానికి పెట్టించాలని విద్యార్థులు నిర్వాహకులను కోరారు. కోరగా వారిలోని-ఉద్దేశ్యం గ్రహించుకొన్న నిర్వాహకులు తిరస్కరించడం జరిగిందమకొండ. ఇటువంటి చేష్టయి విద్యార్థులు చేయబడినవి ప్రశ్న శాంతపు వేలంవెర్రికి సుతరామూరావు

ఈ సూత్ర వేలంవెర్రి అభివృద్ధి చెందడానికి నాడొన్ని సలహా నాయకులు, ఆఫీసర్లకంటె సినిమా జారలతో వీలున్న ప్రతిచోటా వేలంపాట పెట్టిస్తే "నిధి"ని త్వరలో అభివృద్ధిచెయ్యగలం. ఈ సలహాను కాగితంమీద అయితే చేసే వాస్తున్నా. అయితే దీనిలో ప్రజా నీకపు ప్రతిధ్వనికూడా ఉందని పత్రలోకం గ్రహించప్రార్థన.

మంచివనులకై వేలంవెర్రి పదా వాంఛనీయం నిస్సంకోచంగా అది అభివృద్ధి చెందాల్సిందే (అదిసక్రమంగా జరుగుతుంది లేనిది ప్రజలు. ప్రభుత్వం-[ప్రజా ప్రభుత్వం] శ్రద్ధతో గమనిస్తూ ఉండాలి.

పశుగ్రాసంలో విటమిన్లు చేర్పే క్రొత్తిమ పద్ధతి

సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తు వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ శాస్త్రవేత్త బుకిన్, విలువైన జీవరసాయనిక పదార్థాలను-విటమిన్లతో సహా-భారీస్థాయిలో ఉత్పత్తి చేయడానికి సోవియట్ దేశంలో అన్నివిధాలా సౌకర్యాలున్నాయనీ, వాటిని పశుగ్రాసంలో ప్రవేశపెడితే పశుగణాభివృద్ధికి చాల తోడ్పడుతుందనీ, చెప్పారు జంతువులకు అన్ని విటమిన్లూ అవసరంలేదు. వాటిలో కొన్నిమాత్రమే అవసరం. పశుగ్రాసంలో ముఖ్యంగా విటమిన్లు ఎ. డి బి-12 ప్రవేశపెట్టడం అవసరం. వీటిని గూర్చి ప్రయోగాలు జరిగాయి

ఈవిటమిన్లవల్ల పశుగ్రాసం చవకగా తయారు చేయవచ్చునట పశువుల ఆరోగ్యం వృద్ధి అవుతుంది

చీడలను చంపే కొత్త మందు

చీడలను చంపే విషపదార్థ మొకటి లట్వియాలోని పెట్టబడింది ఇది జంతువుల కేమీ హానికలిగించదు

ఈ మందు చల్లబడిన గడ్డిని ఆవులకూ, గొర్రెలకూ నిర్భయంగా పెట్టవచ్చును

వైరస్‌ల వర్గీకరణకు క్రొత్త పద్ధతి

వృక్ష జాతుజాతులవలెనే వైరస్‌లు కూడా ఒక వేర్ తెగకుచెందినవి సోవియట్ శాస్త్రజ్ఞులు సోఫియా గెడమోవిచ్, విక్టర్ ఆదనోవ్‌లు యీ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి వైరస్‌లకు కొత్త వర్గీకరణ చేశారు

వైరస్‌ల నిర్మాణం కణరహితమైనది; అని ఒక ప్రత్యేకపద్ధతిలో ఉత్పత్తి అవుతాయి ఈ ప్రాతిపదికపై జరిగింది వర్గీకరణ. సోవియట్ శాస్త్రజ్ఞులు వైరస్ లన్నిటిని రెండు ప్రధాన శాఖలుగా విభజించారు. ఒకోశాఖ అనేక ఉపశాఖలుగా విభజించబడాయి

ఏది నిజం! ఏది సత్యం!!

(విధుమౌళి సంగతి తలచుకున్నప్పుడల్లా వాళ్లెంతో విచారం వేస్తుంది. అయ్యో పాపం....అనిపిస్తుంది. కాని నేను మాత్రం ఏమి చేయగలనని? అతనికి ఏ విధంగా తోడ్పడగలనని?

రాక రాక అతనికి ఒక సంబంధం వచ్చింది-అదీ ఎత్తి పోయింది.

జీవితంలో అతనికి ఒక్కటే ఒక్క అవకాశం లభించింది- ఆ కాస్త అవకాశం చూసూ చూస్తూ అతని కళ్ళ ముందే జారిపోయింది

అతను జీవితాంతం వరకూ తనఖర్మకి అఘోరించవలసిందే ఇంక దానికి తిరుగు లేదు.

ఏ తండ్రి తన కూతురిని ఒక నపుంసకుడికిచ్చి చూసూచూస్తూ ఆమె గొంతు

కథానిక

కోయడానికి సంసిద్ధనడతాడని?

"విధుమౌళి నపుంసకుడా?" అంటే "జానని" నిక్కచ్చిగా నేను చెప్పలేను కాకపోవచ్చునని నే నా అనుమానం-కాని విశాలాక్షి పంథుటనతో, విధుమౌళి తప్పక నపుంసకుడనే విషయం అమాంతంగా మా వీధిలో ప్రచారంపొందింది.

అవకాశం జారిపోగా,ఒక అభాండం విధుమౌళి నెత్తినపడింది, ఇంక అతను నలుగురిలో ఎల్లా తలెత్తుకొని తిరగగలడని?

ఆ రోజున ఏకాక్షి, విధుమౌళి యింటికిరాలేదు. ఆనాడు కాకతాళీయంగా నేను విధుమౌళి యింటికి వెళ్ళాను. అది అదివారం-కలవు దినం నేను అతని యింటికి వెళ్ళేపరికి పది గంటలు దాటింది. కాలు కాలిన పిల్లిలా విధుమౌళి యింట్లో పచార్లు చేస్తున్నాడు "కారణం ఏమిట"ని అడిగితే ఏదో చిరాకు పడుతాడు. సరియైన సమాధానం చెప్పడు నాకు విసుగేసి. అక్కడినుంచి బయల్దేరుతుండగా అసలు విషయం బైటపెట్టాడు. ఈరోజు విశాలాక్షి కనపడలేదు"అని.

"అంతమాత్రానికి ఇంతగా చిరాకు పడడం దేనికి?" అని అడిగాను.

"రోజూ ఉదయం ఎనిమిది గంటలకల్లా వచ్చే మనిషి. పదిగంటలు దాటినా రాకపోతే ఎల్లా పుంటుందని?"-ఎదురు ప్రశ్న వేశాడు

అతని పెంకె సమాధానానికి, హాలో నేనే నవ్వుకున్నాను. వ్యవహారం కృతిమించి రాగానపడుతున్నదనుకున్నాను.

కాని నాకు మాత్రం ఏం తెలుసు? ఆ రాటితో విశాలాక్షి రాకపోకలు అమాంతంగా ఆగిపోతాయనీ?

ఏదో విద్యాపాటి నాలుగు మాటలు మాట్లాడి, విశాలాక్షి రాకకోసం ఎదురు చూస్తున్న విధుమౌళిని, అదే స్థితిలో వదిలి ఆనాడు మాయింటికి వచ్చేశాను.

ఒక వీధిలో వున్నా, తిరిగి రెండు రోజులవరకూ, విధుమౌళి యింటికి వెళ్ళడం నాకు పడలేదు. ఈ రెండు రోజుల్లో, విశాలాక్షి విధుమౌళియింటికి వెళ్ళడం మానేసిందనే సంగతి మా వీధిలో పొక్కింది. కారణం మాత్రం తెలియలేదు. మరునాడు విధుమౌళి మాట్లాడి, విశాలాక్షి రాకకోసం ఎదురు చూస్తున్న విధుమౌళిని, అదే స్థితిలో వదిలి ఆనాడు మాయింటికి వచ్చేశాను.

ఒక వీధిలో వున్నా, తిరిగి రెండు రోజులవరకూ, విధుమౌళి యింటికి వెళ్ళడం నాకు పడలేదు. ఈ రెండు రోజుల్లో, విశాలాక్షి విధుమౌళియింటికి వెళ్ళడం మానేసిందనే సంగతి మా వీధిలో పొక్కింది. కారణం మాత్రం తెలియలేదు. మరునాడు విధుమౌళి

భాస్కరభట్ల కృష్ణారావు

యింటికి వెడతానన్నా, మా అవిడ, ఏదో మాటల సందర్భంలో "మీ స్నేహితుడు విధుమౌళి నపుంసకుడటగా?"అని అడిగేసింది. "ఎవరు చెప్పారు"ని అడిగితే "ఒకరు చెప్పడమేమిటి, లోకమంతా కోడై కూస్తుంటే?" అని సమాధానం చెప్పింది.

ఆవార్తవిని నేను నిశ్చేష్టుడనైనాను విధుమౌళి నపుంసకుడు కాడని మా అవిడతో వాదించలేనికి ఆ తరువాత నాకు మాట పెకల్లేదు.

ఉన్నట్టుండి ఎంత పని జరిగిందమకున్నాను. కాని ఏమనుకొని ఏమి ప్రయోజనం, పరిస్థితులు చేతుల్లోంచి దాటిపోయిన తరువాత-"నిజంగా విధుమౌళి నపుంసకుడా?" అనే సందేహం. నన్నుపట్టి బాధించడం మొదలెట్టింది-ఎందుకో కాదని మాత్రం మనస్సు నొక్కి చెబుతున్నది. మరి విశాలాక్షిని అంత స్వేచ్ఛగా అతనిపైకి వదిలిన ఆ తల్లి తండ్రులకి ఎందుకు ఆ అనుమానం కలిగింది? ఏమో? నాకున్న మాత్రం పొరపాటుబడి వుండకూడదా?

నాకు తోచినంతవరకు అతని విషయంలో పొరపాటేపడివుంటారు. ఎందుకంటే అతను ఒక విచిత్రమైన వ్యక్తి కనక-తదనుగుణంగా అతని ప్రవర్తనా, నడవడి విచిత్రంగా వుండకతప్పనుకనక-విధుమౌళి దిల్లగొండ జిల్లాలోని ఒక కుగ్రామం. ఆగ్రామం సూర్యారికి ఒక అరమైలు దూరంలో ఉంటుంది నాకన్నా అతనువది సంవత్సరాలుపెద్ద-చిన్నతనంలోనే అతనికి తలిదండ్రులు పోయారు. మొదటికుమారుడు పుట్టిన పదహేను సంవత్సరాలకి యితను పుట్టాడు. మధ్యలో ఏ పసంతానం కలగలేదు అందుకోసం తలిదండ్రులు అతన్ని చిన్నతనంలో ఎంతో గారాబంగా పెంచారు. అగారాబంవిధుమౌళికి పెడదారులు పట్టించింది. తత్ఫలితంగా గడుగ్గాయగా సిద్ధమైనాడు పదవపడు వచ్చే పరికి. అతని అల్లరి మా రెండు గ్రామాల్లో ప్రసిద్ధి పొందింది అప్పటికే అతను ఒక అల్లరి ముఠాకి నాయకుడైనాడు. అముఠాలో ఎనిమిదిమొదలు పదహారు సంవత్సరాల కురాళ్ళుదాకా వుండేవాడని వినికిడి పక్కింట్లో జామకాయలు దొంగతనంగా కోసుకు రావడం దగ్గరినించి పొలాల్లో పడి రాత్రిళ్ళు మొక్కజొన్న బొత్తులు దొంగిలించడం దాకా, ఒకటని ఏమిటి. అన్నిరకాల దొంగతనాలు విధుమౌళి చేయించేవాడని, ఇప్పటికీ మాడిళ్ళో చెప్పుకుంటారు. పిల్లలు నాలుగు మొక్కజొన్న బొత్తులు, నాలుగు దోసకాయలు కొనుక్కుంటామని అడిగితే ఎవరు వాదంజాడు. విధుమౌళిది అల్లా దేహీ అని ఎవరినీ ఏడ్చే యాచించే స్వభావం కాదు. బాగా తనకుకావలసిన నాలుగుబొత్తులు కోసుకొని, పూరుకుండేవాడు కూడా కాదు. చేను సర్వనాశనం చేసి మరి వెళ్ళేవాడు విధుమౌళ

ఈవారం గ్రహబలం

17-2-1963 మొదలు 23-2-1963 వరకు

గ్రహస్థితి

కర్కాటకంలో వక్రించిన రాహువు ధనుస్సులో శుక్రుడు మకరంలో బుధ, శని కేతువులు కుంభంలో రవి గురులు వృశ్చిక ధనుస్సు, మకర కుంభాలలో చంద్రుడు

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1)

మీముందు గురించి నలుగురు ఏదో గొప్పగా మాట్లాడుతుంటారు వారికి కుటుంబ పారంపర్యత ఇష్టకండి మీ దైనందిన కార్యాలు మామూలుగా సాగిపోతాయి మీ ఆలోచనలు, చేసే పనులు సమాజానికి పనికి వచ్చేవిగా ఉంటాయి మధ్య మధ్య స్వల్ప ఆటంకాలు కలుగుతున్నా చివరికి జయం పొందుతారు రాజకీయాలలో గౌరవపదవి పొందే అవకాశాలున్నవి అధికారులలో మీకు పలుకుబడి ఉంటుంది. విద్యాభివృద్ధికి పత్రికలకు సంబంధము కలహాలకు అవకాశం పెరుగుతుంది పిల్లలను గురించిన ఆలోచనలు చేస్తారు అవసరాల కొరకు స్వనుభవాన్ని కొంతవరకు త్యాగం చేస్తారు. బంధువులలో ఒకరికి అనారోగ్యం చేయవచ్చు అందుకు గురించి ప్రయాణాలు చేస్తారు. ఆదాయం తృప్తిగా ఉంటుంది, కుటుంబంలో ఆనందంగా గడిచి పోతుంది. వృత్తి వ్యాపారాలు అభివృద్ధిగా ఉండును, ఉద్యోగపు ప్రయత్నాలు అనుకూలించును.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి మృగశిర 1,2)

మీకు వివాద, వ్యవహారాలలో జయం కల్గుతుంది. తలపెట్టిన పనులు పట్టుదలతో నిర్వహిస్తారు. శత్రుజయం కలుగుతుంది పనిషయంలోను ఒకరి సహాయం అవసరం లేకుండా మీవ్యక్తిమీద నిలబడకలుగుతారు. మీకు శక్తివంచన లేకుండా కష్టాలలో ఉన్న మిత్రులకు సహాయం చేస్తారు. గొప్పవారితో సంప్రదింపులు జరుపుతారు, మీక్రింద పనిచేసే నౌకర్లకు అనారోగ్యం, కాని నష్టాలు గాని రావచ్చు. భూములు కవుళ్ళకు ఇవ్వడం, దస్తావేజులు రిజిష్టర్లు చేయించడం పూర్తవుతుంది. ధనవృద్ధి కల్గును. పాడిపంటలు తృప్తిగా ఉండును. కొందరికి సంతానప్రాప్తి కలుగు సూచనలున్నవి. పత్యాత్యాలకు డబ్బు ఖర్చు చేస్తారు. సోదరులవల్ల స్వల్ప చికాకు కల్గును. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉంటాయి. ఉద్యోగంలో ఉత్సాహం, లాభాలు ఉంటాయి వారప్రారంభంలో విందులలోపాల్గొంటారు.

మిథునం

(మృగశిర 3 4 ఆరుద్ర పునర్వసు 1, 2, 3)

మీకు బంధుమిత్రులతో ఏర్పడిన అనుమానాలు తొలగి సఖ్యత ఏర్పడుతుంది. వ్యవహారాలలో శత్రుప్రాబల్యం ఎక్కువగా ఉంటుంది ముఖ్యంగా ఇతరులతో పాలు వెతకడం, వారిని విమర్శించడం తగదు, లోగడఉన్న ఆరోగ్య ఇబ్బందులు తొలగి పోతాయి. ఎంత వచ్చినా మీ చేతిలో డబ్బునిలవదు. మాతృ పితృవర్గబంధువుల ఆరోగ్యం బాగుండదు కోర్టు కచ్చేరీలకు తొందరపడి పరుగులెత్తకండి ఇటువంటి విషయాలలో ఇతరుల సలహాలు సక్షంకల్గించును పూజలు చేయించడం యందు ఆసక్తి పెరుగుతుంది కుటుంబ సమస్యలు పరిష్కారానికి వచ్చును మీరు శక్తి మించిన శ్రమపడి అనారోగ్యం తెచ్చుకుంటారు. స్త్రీలవల్ల లాభపడతారు. వృత్తి వ్యాపారాలలో చెప్పుకోతగిన మార్పులుండవు ఉద్యోగంలో పైఅధికారులను కట్టుకొని మీసలహాలు సవరించుకుంటారు. ముఖ్యమైన పనులు వారప్రారంభంలో పూర్తి చేసుకోండి.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమీ ఆశ్లేష)

మీరు తరచు ప్రయాణాలు చేయడం వల్ల కొన్ని ముఖ్యమైన పనులకు ఆటంకాలు కల్గుతూ ఉంటాయి మీ భార్యకు గాని ఆమెకు కావలసిన వారికి గాని అనారోగ్యాలు చేస్తూ ఉంటాయి దైవకృపవల ఆదాయంలో లోటు లేకపోయినా దండుగఖర్చులు వచ్చి పడడం వల్ల అప్పుడప్పుడు చికాకు కల్గుతుంది ప్రాతృవర్గీయులు సహాయం చేస్తారు అధికారులు మీ ఎదుట మొగమాటానికి పనులు సహాయం చేస్తామని తరువాత మీకు వ్యతిరేకంగా జరుపుతారు కోర్టు వ్యవహారాలు వాయిదా వేయించుకోండి పాడిపంటలు మీరనుకున్నంత తృప్తిగా ఉండవు కొందరికి మిత్రులతో కారణంలేని కలహాలు వచ్చే అవకాశాలున్నవి సౌకర్యల వల్ల. చోరుల వల్ల నష్టములు కలుగ వచ్చు శుభ కార్య నిర్ణయాలకు ఆటంకాలు వచ్చును వృత్తి వ్యాపారాలలో తొందరపడడం మంచిది కాదు. ఉద్యోగంలో స్థిమితముండదు తిరిగి ఉండదు

సింహం

(మఘ పుబ్బ. ఉత్తర 1,)

స్వల్ప విషయాలలో కొద్ది అశాంతి కల్గించినా మొత్తం మీద గ్రహబలం బాగుంది. అరిక ఇబ్బందుండవు మాతృపక్ష బంధువులకు ధనరూపక సహాయం చేస్తారు అధికార వర్గంలో మీమాటకువిలువ పెరుగుతుంది పిల్లల శుభకార్యాలోచనలు అనుకూలించును మీకు శత్రుజయం, వ్యవహారాల యందు సంతోషం కల్గుతుంది. మిత్రులతో కల్గిన అపోహలు తొలగిపోతాయి స్త్రీలవల్ల లాభాలు కల్గుతాయి విందులలో పాల్గొంటారు. గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. విద్యా సంబంధమైన అభివృద్ధి కనిపిస్తుంది. దూరబంధువుల నుండి ఆనారోగ్య వార్తలు వింటారు. ప్రయాణాలు సాగవు పెర్మిట్లు కాంటాక్టుల సంపాదించు ప్రయత్నాలలో ప్రారంభంలో చిక్కులు వచ్చి తదుపరి అధికారుల సహాయంతో మేలు కల్గుతుంది వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉంటాయి. ఉద్యోగంలో అభివృద్ధిగా ఉండును

కన్య

(ఉత్తర 2 3 4. హస్త చిత్త 1 2)

మీకు సుఖ సంతోషాలు లభించును ఆస్తికి సంబంధించిన పనులలో త్రిప్పటకొద్దిగాఉన్నా కార్యసాధన అవుతుంది సాహిత్య రంగంలోను సంఘ కార్యములలోను గౌరవం పొందుతారు. వాహన సుఖం లభిస్తుంది. కొద్దిగా కచ్చేరి వ్యవహారాలు పరిష్కారమౌతాయి గృహములు భూములు కవుళ్లకు ఇవ్వడంలో లాభం పొందుతారు. ప్రస్తుతంలో ఇతరుల కార్యభారంపైన పెట్టుకోకండి. ఆరోగ్యం బాగుంటుంది. నూతన వస్తువులు కొంటారు. రుచియితలకు, విద్యార్థులకు ఉత్సాహం పెరుగుతుంది, నౌకర్లకు పొరబాటు పద్దుబాటు చేస్తారు. వారివల్ల మోసములు, నష్టములు కలుగకుండా జాగ్రత్త పడడం మంచిది వృత్తి వ్యాపారాల కృషి ఫలమిచ్చి ఉద్యోగం జాగ్రత్తగా చేసుకు పోతారు 17. 19 లలో సంతోష కార్యాలలో పాల్గొంటారు.

తుల

(చిత్త 3. 4 స్వాతి విశాఖ 1, 2, 3)

మీ తెలివి తేటలు. విజ్ఞానం ఆచరణలో పెట్టడానికి ఆటంకాలు కల్గుతూ ఉంటాయి ఎన్ని ఇబ్బందులు వచ్చినా మీ పట్టుదల మీకు కార్య జయం కల్గిస్తుంది మీకు అధికారుల వంటి పలుకుబడి గలవారి ప్రోత్సాహముంటుంది స్థిరాస్తికి సంబంధించిన ప్రాత కోతలు అగ్రిమెంట్లు పూర్తి అవుతాయి. ఆదాయంలో చెప్పుకోతగిన అనుకూలతలు కనిపించవు పెట్టు బడులకు ఎవరో ఒకరు సహాయపడతారు. మాతృవర్గ బంధువులలో అనారోగ్య వార్తలు వింటారు. ప్రయాణాలు సాగవు నూతన పరిచయాలు చేసారు విద్యాభివృద్ధికి కాలం కాగున్నది. కుటుంబ ఖర్చులు విపరీతంగా పెరుగుతాయి వివాదాలు రాజీగా పరిష్కార ప్రయత్నాలు చేయడం అవసరం గవర్నమెంటుతో సంబంధించిన పనులు పూర్తి అవుతాయి గృహస్థ జీవితం సంతోషంగాఉంటుంది. ఉద్యోగ వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును. ఉద్యోగంలో శ్రమ పెరుగుతుంది

వృశ్చికం

(విశాఖ 4 అనూరాధ జ్యేష్ఠ)

చిన్న చిన్న పొరపాట్లు సవరించుకుంటూ శ్రేయోభిలాషుల సహాయంతో ముందుకు పోగల్గుతారు బంధుమిత్రులకు ఉపకారాలు చేస్తారు. మీరు అనుమానపడుతున్న ఒక పెద్ద కార్యం అనుకూల మగును ఆర్థిక అభివృద్ధి కనిపించును శుభ కార్యములు అనుకూలించును. నూతన వస్త్ర వాహనాలు కొంటారు. విద్యాభివృద్ధికి కృషి చేసారు అరోగ్యాలు లోగడకంటే మేలుగా ఉండును కుటుంబంలో సంతోషంగాఉంటుంది. మిత్రుల ప్రోత్సాహం స్పెక్యులేషన్ వంటి పనులలో ప్రవేశిస్తారు అధికారులవల్ల కావలసిన పనులు పూర్తి అవుతాయి. మీఅంచనాల ప్రకారం కాంటాక్టు పనులు పూర్తి అవుతాయి పాడిపంటలు అభివృద్ధిగా ఉండును పిల్లలవల్ల ఆనందం పొందుతారు. గురువుల వంటి పెద్దల దర్శనం చేసారు దూరబంధువు ఒకరి నుండి ప్రోత్సాహం కలిగించే జాబులు వచ్చును. వృత్తి వ్యాపారాలలో లాభం పొందుతారు. ఉద్యోగంలో అనుకూలత పొందుతారు.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీ పనులు దైవబలంతో నెరవేరుతాయి. మీరు ఒకరి సహాయాన్ని కోరకుండా కాలం గడుపుకుని మీ అన్నం మీరు తింటున్నారని అసూయపడేబంధువులు ఒకరిద్దరు తయారవుతారు. మీరు ధర్మ బుద్ధితో చేతనైన సహాయం ఇతరులకు చేస్తూ ఉంటారు. అందువల్ల మీరు నష్టపడడమే కాని మెప్పు ఉండదు. ఎడుటి వారి స్వభావం తెలిసి కూడా వారి కష్టాలు చూడలేరు, అదాయాభివృద్ధిని గురించి నూతన మార్గాలు కనిపిస్తాయి రావలసిన బాకీలు చేతికందుతాయి. గవర్నమెంటు అధికారుల వల్ల కావలసిన పనులు పూర్తి అవుతాయి. మీ పై అధికారులలో ఒకరికి అభివృద్ధితో పాటు స్థానచలనం కలుతుంది. పట్టణ హంగత్యం అభిరుచి సాహిత్య గోష్ఠిలోను, సంఘ కార్యాలలోను పాల్గొంటారు. కుటుంబంలో సుఖ సంతోషాలు లభించును. ఇతర దేశాలకు సంబంధించి వ్యాపారం లాభిస్తుంది. ఉద్యోగంలో అధికారులు ఆదరాభిమానాలు సంపాదించుకుంటారు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం ధనిష్ఠ 1,2)

మీకు దూరబంధువుల నుండి అనుకూల వార్తలు వచ్చును. బంధు మిత్రుల తగాదాలు కాలంలో మధ్యవర్తిత్వం చేసి గౌరవం పొందుతారు మీరు అనుకొన్న డబ్బు చేతికందుతుంది అగ్రిమెంట్లు కాంటాక్టులలో లోగడ కలిగిన ఆటంకాలు తొలగి అనుకూలతలు కల్గును. యంత్రములు వాహనములల్లో లాభం పొందుతారు పిల్లలవల్ల సంతోషం కల్గుతుంది శుభ కార్య నిర్ణయాలు పూర్తి అవుతాయి దాన ధర్మాలకు పుణ్య కార్యాలకు డబ్బు ఖర్చు అవుతుంది కుటుంబంలో బంధువుల సంఖ్య పెరుగుతుంది భూగృహ వసతులవల్ల ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించండి. గౌరవం పెరుగుతుంది అధికారులను కలుసుకుంటారు పాడి పంటలు తృప్తిగా ఉండును వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ముందుకు సాగుతాయి. ఉద్యోగంలో ప్రశాంతత ఉంటుంది,

కుంభం

(ధనిష్ట 3, 4 శతభిషం, పూర్వా భాద్ర 1, 2 3)

ఈ వారంలో నూతన వ్యక్తుల పరిచయం కల్గుతుంది ఆదాయంలో పెరుగుదల కన్పిస్తుంది. బాకీలు వసూలవుతాయి. పెట్టుబడులు పెంచుతారు. దూర ప్రయాణాలు చేస్తారు ఇందువల్ల ముఖ్యమైన పనులు అనుకూలిస్తాయి ఒక మితమైన వ్యవహారంలో మీరు కూడా లాభపడతారు కుటుంబంలో సంతోషముంటుంది. పిల్లల ఆరోగ్యం అంతతృప్తిగా ఉండదు. అందునుగురించి డాక్టర్లకు బిల్లులు పెరుగుతాయి. వాహన సుఖం పొందుతారు. మీ బుద్ధి బలంతో శత్రువులను మీ మార్గానికి తిప్పుకుంటారు వ్యవహారాలు రాజీగా పరిష్కార మవుతాయి. స్థిరాస్తి వలన అనుకూలతలు కల్గును, కాంట్రాక్టులు ఉత్సాహంతో జరుపుతారు. నౌకర్లలో కొన్ని మార్పులు కల్గును. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉంటాయి ఉద్యోగంలో కొద్ది అనుమానాలు కల్గును.

మీనం

(పూర్వాభా 4 ఉత్తరాభాద్ర. రేవతి)

మీరు ఇతరులు అనుకునే మాటలను నమ్మకుండా ధైర్యంగా ఉండాలి. కుటుంబంలో స్వల్ప సంఘర్షణలు వచ్చే సూచనలున్నవి. కొద్దిగా చోరభీతి, వస్తునష్టం కలుగవచ్చు ఆదాయం సామాన్యంగా ఉంటుంది, ఖర్చులు పెరుగుతాయి, ఈ సమయంలో ఒక హోదాలో ఉన్న వ్యక్తి ప్రోత్సాహం మీకు ఉపకరిస్తుంది దానితో ఎటువంటి మొండి పనైనా పూర్తి చేయగల్గుతారు పెట్టుబడులు పెంచే సమయంకాదు స్పెక్యులేషన్ లో దిగడంవల్ల నష్టపడతారు మీ ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోండి మీ ఇబ్బందులు లెన్నిఉన్నా ఇతరులకు ఉపకారాలు చేయడంలో శ్రద్ధ వహిస్తారు నౌకర్లు మీకు అణకువగా ఉండి మీకు ప్రోత్సాహాన్నిస్తారు. స్థిరాస్తివల లాభపడతారు అధికారుల ఆదరాభిమానాలుంటాయి వృత్తి వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి. ఉద్యోగంలో శ్రద్ధ పెరుగుతుంం.

మీ ప్రశ్నకు జవాబు

ఆ సం. కృష్ణ (మదాసు) యీ పత్రికలో ఉద్యోగప్రాప్తి యున్నది.

టి సు. రావు (యాకుత్‌పుర) ఉద్యోగం మార్చిలో ప్రయత్నించండి. వివాహం 1964లో జరుగును.

శోం. బా. సు (నల్లకుంట) మీరు మిలిటరీలో ప్రయత్నించండి, ఒక మాసంలో ఉద్యోగమవుతుంది.

గుం. ప్రకాశ్ (మంచిర్యాల) పరీక్షలో జయము కల్గుటకు శ్రమపడవలసియున్నది.

యె సుదర్శనం (అచ్చంపేట) ప్రస్తుతం శాశ్వతాలిక ఉద్యోగం దొరుకుతుంది. 20 వయసులో స్థిరపడతారు.

వెంచయ్య (పులాంగ్) మీ పిల్లవాడు కుటుంబముకు అదృష్టము తెచ్చువాడగును. విద్యవచ్చును. ఆయుర్దాయం 72 సంవత్సరములు.

య. గో. కృ. మూర్తి (విద్యానగర్) మీకు ఇంజనీరింగులో సీటుదొరుకుతుంది.

వా. న. రావు (తణుకు) మీరు పోలీసు డిపార్టుమెంటులో ప్రయత్నిస్తే అనుకూలిస్తుంది.

త. వె. సు (కాకినాడ) దాయాదుల వివాదాలలో తలదూర్చకండి. కోర్టుకు పోవలసి ఉండును.

కా. అ. రావు (విజయవాడ) మీ కోరిక ప్రకారం వివాహం జరుగదు. నెద్దల నిర్ణయం స్థిరపడుతుంది. అక్టోబరులో కావలసిన బాకీ వసూలౌతుంది.

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను సంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు	....	....	....	....	....
ప్రశ్న	....	....	....	....	....
పుట్టిన స్థలము పేరు	....	....	....	....	....
సమయము	....	....	....	....	....
పుట్టిన తేదీ	....	....	....	....	....
విలాసము	....	....	....	....	....

ఏది నిజం! ఏది సత్యం!!

(శివ పేజీ తరువాయి)

కుంటే నాయిట్లోవుండు లేకపోతే ఎక్కడికైనా వెళ్ళు. అని గదిచాడు విధుమౌళికి అభిమానం మెండు. అన్నగారామసులముందు తనని చాలబాదడం అతనికి ఏమాత్రం మనస్కరించలేదు అతని అభిమానం బలంగా దెబ్బతిన్నది ఇంక ఆవూళ్ళో ఉండడం అతనికి ఎంతో కష్టంగా తోచింది. ఎవ్వరితోనూ చెప్పకుండా వెంటనే హైదరాబాదుకి ప్రయాణమైనాడు

ఏదో విధంగా హైదరాబాద్ చేరుకున్నాడు చదవుమీదికి ధ్యాస వెళ్లింది ఎన్నిష్టాటాలు పడి అయినా నాలుగు ముక్కలు చదవుకుందామనే శ్రద్ధలోకి గింది అన్నమీద అక్కసుకొద్దీ నీఇష్టం వుండకుండానే చదువుకుంటానని శపథం పట్టాడు నగరంలో కనపడినవాళ్ళనల్లా చదువుకోసం ఆశ్రయించాడు. ఒక ఉపాధ్యాయుడు కుర్రవాడి శ్రద్ధాసక్తులను చూచి. ఉచితంగా చదువుచెప్పడానికి అంగీకరించాడు కొందరు పుస్తకాలకీ గుడ్డలకీ కావలసిన డబ్బుఇవ్వడానికి ఒప్పుకున్నారు. విధుమౌళి వారాలు కిడుర్చుకొని చదువుకోవడం ఆరంభించాడు.

రోజులు వారాలు మాసాలు,సంవత్సరాలు గడిచాయి.

విధుమౌళి క్రమంగా అభివృద్ధిలోకి వచ్చాడు మెట్రిక్యులేషన్‌కు రాష్ట్రానికంతటికీ ఫస్టుగాపాస్అయి నాడు స్కాలర్ షిప్పు వచ్చింది. వారాలు మానుకున్నాడు ఇంటర్ లో చేరాడు

ఇంటర్ లో వంట మొదలుపెట్టాడు ఇంతఅన్నం ఉడకేసుకొని, ఒకఅణా పెరుగుతో కాలక్షేపం చేస్తు వచ్చాడు స్కాలర్ షిప్‌తో మిగులినడబ్బు వెనుకేసుకోవడం ఆరంభించాడు

ఇంటర్ పూర్తి అయింది. బి ఏ పూర్తి అయింది. ఎల్. ఎల్. బి లో చేరాడు ప్రతి పరీక్షలోనూ యానివర్సిటీలో ఫస్టు.

ఎన్ని సంవత్సరాలైన విధుమౌళికి చదువుపైన శ్రద్ధాసక్తులు ఏమాత్రం సడలలేదు పైగా రోజుకు రోజుకు అభివృద్ధి చెందుతూనే వచ్చాయి లాలో చేరి వ్యాయశాస్త్రంలో, మెకువలన్నీ దీటుగా పరిశీలించడం ఆరంభించాడు

విధుమౌళి ఏపట్టు పడితే అదేపట్టు అనుకున్న పనిని ఎన్ని విఘ్నాలు వచ్చినా, మొండిగా వెనుకబడి సాధించి తీరుతాడు అది అతనిలో వున్న ప్రత్యేకత, విశిష్టతానూ

లా శ్రద్ధగా చదివాడు ఫస్టుగా ప్యాసైనాడు. ప్రాక్టీసు పెట్టాడు. అతని వ్యాయశాస్త్ర పరిజ్ఞానం చూసి, ఉన్నత న్యాయ సూక్ష్మ న్యాయ మూర్తులు తోడి లాయర్లూ ఆశ్చర్యచకితులైనారు.

ప్రాక్టీసు పెట్టిన రెండు సంవత్సరాలకే, న్యాయవాదిగా మంచి పేరు ప్రతిష్ఠను సంపాదించాడు.

అతని బుద్ధి కుశలతని చూచి, అతని దగ్గరికి, స్వయంగా న్యాయవాదులే సలహాలకోసం రావడం మొదలెట్టారు.

త్వరలోనే గొప్ప మేధావన్న ఖ్యాతి గడించాడు అతను.

అప్పటికి అతనికి దాదాపు నలభై సంవత్సరాలకే. అతనికి జీవితంలో ఆకాంక్షించ దగ్గ మహదాశయమేమీ కనపడలేదు డబ్బాశ అతనికి అక్షరాలేదు రావలసిన కీర్తి ప్రతిష్ఠలు, ఇదివరకే వచ్చాయి. ఇంక జీవితంలో కోరుకోదగ్గ విషయం ఏముంటుంది కనక.

న్యాయవాదులకి సలహాలివ్వడంలో విధుమౌళి కోర్టులకెళ్ళడం మానుకున్నాడు రోజుకు ఇరవై నాలుగు గంటల్లో, ఏవన్నెండు గంటలో లా చదువుకోవం వినియోగించడం ప్రారంభించాడు.

చుట్టూ గల ప్రపంచంతో అతనికి ఏ మాత్రం సంబంధం ఉండేది. కాదు. ఒక్క "లా" తప్ప ఇంకే విషయమైనా, బొత్తిగా అర్థం అయ్యేది కాదు. ఒక్కొక్కసారి, "అతనికి ఇంగితజ్ఞానం వుందా?" అని మనకు సందేహం కలిగేటంద మూర్ఖంగా ప్రవర్తించేవాడు కూడాను—

ఒకవాడు నేను అతనితో కలిసి సినిమాకి వెళ్ళడం తటస్థించింది. సినిమా చూస్తున్నంతసేపూ తెరపైన ఏమి జరుగుతున్నదో తనకి చెప్పమని నన్ను వేధించుకు తిన్నాడు. ఆతాడు అతని అమాయికత్వం చూచి, అతనిపైన నాకు అమితంగా జాలి వేసింది అంతటిమేధావి ఆకాస్త సినిమా కథ కూడా "ఫాలో" చేయలేక పోవడం గమనించి నేను చకితుడనైనాను సలభై సంవత్సరాల జీవితంలో అదే రెండవసారి సినిమా చూడడం అతను చెప్పినప్పుడు నేను ఆశ్చర్యంతో మరి గడ్డ కట్టుకుపోయాను.

నేను తప్ప అతనికి స్నేహితులెవరూ లేరు- ఇతరులతో తెలిమి చేసుకోవలసిన అగత్యం అతనికి జీవితంలో అదే రెండవసారి సినీమా చూడడు అని అతను చెప్పినప్పుడు ఎన్నడూ కలగలేదు.

నా మటుకు నేను విధుమౌళికి నేను స్నేహితుడనని, గట్టిగా చెప్పుకోలేను నేను ఏదోపరిచయస్థుడిని అంతే-ఒహో అంటే ఒహో అనుకోవడంతప్ప. మా పరిచయం అంతకు మించి ఎన్నడూ వెంగలేదు అతని లోకంలో ఒక్కవంట మనిషి తప్ప ఇంకెవరికీ స్థానం లేదు విధుమౌళి ఆవంట మనిషికి అడిగినంత డబ్బు ఇచ్చేవాడు బజారు నించి కావలసిన సరుకులు తేడం, తోచిన దేదో ఇంత వుడకేసి వేయడం అతని వంతు. ఏవస్తువుకి ఎంత అయింది, అతనికి ఆ నాటికీ ఈనాటికీ తెలియదు. వంటమనిషికి వలసినంత డబ్బు యిచ్చి,అన్నిటికీ అతనిపైన ఆధారపడేవాడు

ఈ పరిస్థితుల్లో విశాలాక్షి ఏరోజు వెనుపైన విధుమౌళి యింటికి రావడం ప్రారంభించింది ఒకసారి చక్కెర కనీ ఇంకొకసారి కాఫీ పొడికనీ-ఎవరికైనా వెళ్ళ దలుచుకుంటే మనకు ఏదో ఒక నెపంతప్పక దొరికితీరుతుంది పైగా విశాలాక్షి యిలు కూడా ఏమంత దూరంలేదు పక్కనే వుంది. ఒకరి కంటపడకుండా వచ్చిపోతూ వుండవచ్చు. విధుమౌళికి ఎదిగిన అమ్మాయిలతో మాట్లాడడమంటే ఎంతో బెదురు. మొదట్లో అతను విశాలాక్షితో, ఏమీ మాట్లాడలేదు, చక్కెర కావాలంటే వంటమనిషిని పిలిచి కాస్త చక్కెర పెట్టమనేవాడు అంతే కాని విశాలాక్షి అతన్ని అంతటితో వదిలిపెట్టేది కాదు. దీనికి తగినంత ప్రోత్సాహం కూడా తల్లి దండ్రుల ద్వారా లభిస్తున్నది విశాలాక్షికి. విధుమౌళి మంచి మేధావి, పైగా ఎంతో డబ్బు గడిస్తున్నాడు. విశాలాక్షిని అతనికిచ్చి వివాహం చేస్తే పిల్లలు సుఖపడుతుందని వాళ్ళ ఉద్దేశం. మా అమ్మాయిని చేసుకొమ్మని తండ్రి ముఖాముఖిగా వచ్చి అడిగితే, విధుమౌళి అంగీకరించకపోవచ్చు. పైగా అతను ఎవ్వరితోనూ, ఏమీ మాట్లాడ్డాడు ఒక వీధిలో వుంటున్నప్పటికి, అందరితోనూ అపరిచిత వ్యక్తిగా ప్రవర్తిస్తాడు. మా అమ్మాయిని వివాహం చేసుకొమ్మని అడిగితే, ఏమాత్రం లాభం వుండదని తోచింది విశాలాక్షి తండ్రికి ముఖాముఖిగా వ్యవహారం సానుకూలం కానప్పుడు, దొంక తిరుగుడుగా పైనా వ్యవహారం సాధించడం సమంజసమని తోచింది అతనికి. భార్యతోమంతనాలు జరిపి, విశాలాక్షి ద్వారానే ఈ పనిని సాధించడం మంచిదని అతను ఒక నిశ్చయానికి వచ్చాడు "విధుమౌళిని పెళ్లి చేసుకుంటావా" అని కూతురిని అడిగితే, ఆమె కూడా ఈ సంబంధానికి సుముఖత్వం కనపరచింది, వేయవలసిన పాచికలన్నీ, తల్లి విశాలాక్షికి నేర్పి ఆమెని విధుమౌళి పైన ప్రయోగించింది.

కాఫీ, చక్కెరలతో ప్రయోజనముండదని తెలుసుకొని, ఒకవాడు విశాలాక్షి, "ఈ నెపంతో ఏ మీ తోచడం లేదు. మీదగ్గర నవలలు ఏమైనా వున్నాయా?"అని అడిగిందివిధుమౌళిని.

"లేవు. నేను నవలలేమీ చదవను."

"నవలలు చదవక పోవడమేమి టండీ" అని విశాలాక్షి, అదోరకంగా నవ్వింది.

"ఏం చదవకపోతేనేం?" అన్నాడు విధుమౌళి

"లోక జ్ఞానం ఎల్లా వస్తుంది?"

"నేను ఒక్క నవలకూడా చదవలేదు. నాకు లోకజ్ఞానం లేదంటావా?"

"మీవిషయం వేరు, కాని అది అందరికీ వర్తించదు."

"పోనీ, మీకు ఏవనవలలు కావాలో వ్రాసి యివ్వండి."

"సాయంత్రానికల్లా తీసుకొచ్చి యిస్తాను." విశాలాక్షి ఏవో నవలల పట్టి వ్రాసి యిచ్చింది

ఈ విధంగా ప్రారంభమైంది విశాలాక్షి, విధుమౌళుల స్నేహం. ఈ విషయాలన్నీ విధుమౌళి జ్వారాలే నాకు తెలియాయి.

ఇట్టి చిన్న చిన్న సంఘటనలతో ప్రారంభమైన స్నేహం. రోజులు గడిచిన కొద్దీ, ప్రేమగా బలపడింది.

అప్పుడప్పుడు యిద్దరూ కలిసి, సినిమాలకు వెళ్లడం, షికార్లకి వెళ్లడం వరకూ పెరిగింది స్నేహం.

విధుమౌళి అప్పుడప్పుడు విశాలాక్షికి ఏవో చీరెలూ, సగలు కొని ప్రజెంటు చేస్తూ వుండేవాడు.

"మీ స్నేహితుడు విధుమౌళి నవుంపుకుడుటగా" అని మా ఆవిడ అన్నరోజున ఈవిషయాలన్నీ ఒక్కొక్కటిగా నెమరు వేస్తూ కూర్చున్నాను.

ఆరాత్రి నాకు తొలిగా నిద్ర పట్టలేదు. ఏవో ఆలోచనలు. ఎడతెరిపి లేని ఆలోచనలు-

నా ఆలోచనల్లో నేను పడి కొంత కాలం మౌనం వహించాను

అంత సేపూ విధుమౌళికూడా మౌనంగానే వున్నాడు

"కాఫీ తీసుకున్నావా?"

"స్నాన మైందా?"

"అల్లా బజారుకు వెళ్లి వద్దాం వస్తావా?"

నా ఆలోచనల్లోంచి తేరుకొని విధుమౌళి ప్రశ్నలతో ముంచెత్తాను

విధుమౌళి ఉలుకూ పలుకూ-ఏ ప్రశ్నకీ సమాధానం చెప్పడు కళ్ళప్పగించి నా ప్రశ్నలకి విత్తర చూపులు చూస్తున్నాడు.

అనుమానం క్రమంగా ధృవపడుతున్నది

కాసేపు వుండి మళ్లీ ఆవతలికి వెళ్లి, యిట్లోకి వచ్చాను.

తిరిగి ఆ మూడు ప్రశ్నలే నన్ను ఎదుర్కొన్నాయి

ఇక సందేహం లేదు - విధుమౌళికి పిచ్చి ఎత్తిన మాట నిజం.

ఒకమాటు వెళ్లి విశాలాక్షి తలిదండ్రులకి సచ్చజెప్పి, ఆమెను తీసుకువస్తే?

ఎందుకో అది చేయదగ్గ వయత్నమే ననిపించింది నాకు అప్పట్లో.

వెంటనే విశాలాక్షి తీసుకొచ్చాను ఆమెతోపాటు ఆమె తలిదండ్రులుకూడా వచ్చారు.

మేము నలుగురం ఇంటోకి వెళ్ళడంతోనే విధుమౌళి ఆ మూడు ప్రశ్నలే తిరిగి ఏకరువు పెట్టాడు

విశాలాక్షి గొల్లుమన్నది.

విశాలాక్షితల్లి కూడా కంట నీరు పెట్టింది

"ఎంతపని జరిగింది" అన్నాడు విశాలాక్షి తండ్రి ఆ దృశ్యాన్ని చూచి.

ఎందుకో నాకుకూడా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

కళ్లెనా తుడ్చుకోకుండా, వెంటనే డాక్టర్ కోపం పరుగెత్తాను.

డాక్టర్ వచ్చి విధుమౌళిని దీర్ఘంగా పరీక్షించి, చికిత్సకోసం మెంటల్ హాస్పిటల్ లో చేర్చమన్నాడు

ఆవాడే విధుమౌళిని మెంటల్ హాస్పిటల్ లో చేర్చాను.

సంగతి సందర్భాలు తెలుపుతో విధుమౌళి అన్న, చంద్రమౌళికి కూడా ఒక ఉత్తరం వ్రాశాను.

"ఇన్ని రోజులనుంచీ రాని అన్న ఇప్పుడు సూత్రం వస్తాడా?" అన్న అనుమానం నన్ను వట్టి బాధించకపోలేదు.

నిజంగా విధుమౌళి పెంకి ఘటం.

అనుకున్న వ్రతి పని సాధించితీరాడు

దుడుకుతనంలో సహచరుల్నందరినీ మించాడు

వ్యాయశాస్త్ర పరిజ్ఞానం లో అద్వితీయుడని పిలచుకున్నాడు.

మేధావుల్లో మహా మేధావిగా కీర్తిప్రతిష్ఠల్లో గడించాడు.

వర్ణనయంలో చివరికి మేధస్సునే వర్ణంగా పెట్టి, గొప్ప వర్ణనయోన్మాదిగా ప్రఖ్యాతి పొందాడు.

ఇల్లాంటి పురుషుడుగనుక నవుంపనుడెల్లా అవుతాడు?

కావడానికి ఏ మాత్రం వీలులేదు.

కాడు!

ముమ్మాటికి కాడు!!

తన్నిసున్నాడు అప్పుడు కలిగింది నాకు జాగారయి, ఇంకేమి చిప్పే మైనా ఎత్తలేదు కదా.... అని

నా ఆలోచనల్లో నేను పడి కొంత కాలం మౌనం వహించాను

అంత సేపూ విధుమౌళికూడా మౌనంగానే వున్నాడు

"కాఫీ తీసుకున్నావా?"

"స్నాన మైందా?"

"అల్లా బజారుకు వెళ్లి వద్దాం వస్తావా?"

నా ఆలోచనల్లోంచి తేరుకొని విధుమౌళి ప్రశ్నలతో ముంచెత్తాను

విధుమౌళి ఉలుకూ పలుకూ-ఏ ప్రశ్నకీ సమాధానం చెప్పడు కళ్ళప్పగించి నా ప్రశ్నలకి విత్తర చూపులు చూస్తున్నాడు.

అనుమానం క్రమంగా ధృవపడుతున్నది

కాసేపు వుండి మళ్లీ ఆవతలికి వెళ్లి, యిట్లోకి వచ్చాను.

తిరిగి ఆ మూడు ప్రశ్నలే నన్ను ఎదుర్కొన్నాయి

ఇక సందేహం లేదు - విధుమౌళికి పిచ్చి ఎత్తిన మాట నిజం.

ఒకమాటు వెళ్లి విశాలాక్షి తలిదండ్రులకి సచ్చజెప్పి, ఆమెను తీసుకువస్తే?

ఎందుకో అది చేయదగ్గ వయత్నమే ననిపించింది నాకు అప్పట్లో